పత్రికా ప్రకటన　　　　　　　　　　　　　　కాకినాడ 27 డిసెంబరు, 2020.

కాకినాడ గ్రామీణ నియోజకవర్గానికి నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా 30 వేల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఫుడ్ ప్రోసెసింగ్ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి కురుసాల కన్నబాబు తెలిపారు.

ఆదివారం కాకినాడ గ్రామీణ నియోజకవర్గం సూర్యారావుపేటలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి కురసాల కన్నబాబు, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్, కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత, జాయింట్ కలెక్టర్లు జి.లక్ష్మీశ, కీర్తి చేకూరి, మున్సిపల్ కమీషనర్ సప్నిల్ దినకర్ పుండ్కర్ లు ముఖ్యఅతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అధిక సంఖ్యలో ఇళ్ల పట్టాల పంపిణీ చేయడం ద్వారా చరిత్ర సృష్టించారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ప్రారంభం అయినప్పటి నుంచి సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గరగా అందిచే విధంగా నిరంతరం కృషి చేస్తుందన్నారు. సంవత్సర కాలంలోనే ప్రజల కలలన్నిటిని నేరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని మంత్రి తెలిపారు.

నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా గూడు లేని అక్కచెల్లెమ్మల అందిరి కళ్లలో వెలుగులు నింపారన్నారు. ప్రభుత్వ భూమి సరిపడినంత లేకపోయినా వేల కోట్ల రూపాయలు వెచ్చించి భూమిని సేకరించారన్నారు. గతంలో మాదిరిగా కాకుండా పట్టా ఇవ్వడంతోపాటు స్థలాన్ని, ఇంటిని నిర్మించే బాధ్యత కూడా ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు. ఇళ్ల స్థలాల కొరకు సిద్ధం చేసిన లే అవుట్‌లు కరెంట్ దగ్గర నుంచి అన్ని సౌకర్యాలతోపాటు ప్రభుత్వ భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గానికి సంబంధించి 30 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సూర్యారావుపేటలో సిద్ధం చేసిన లే అవుట్‌లో 180 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కాలనీకి వైఎస్సార్ జగనన్న కాలనీగా నామకరణం చేయడం జరిగిందని, మత్స్యకారులు ఎక్కువగా వుండే ఈ ప్రాంతంలో వారికి సకల సౌకర్యాలతోపాటు త్రాగునీరు, ఇతర సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

ఎంపీ వంగా గీత మాట్లాడుతూ  చాలా ఏళ్ల నుండి ఒకే గృహంలో రెండు మూడు కాపురాలు చేస్తూ అనేక ఇబ్బందులు పడే మహిళలకు నేటితో ఆ కష్టాలన్నీ తొలగిపోయాయన్నారు. చట్టాలు చాలా వున్నా ఇన్నేళ్లు మహిళలకు మాత్రం సొంత గృహాలు లేక అద్దెలు కట్టుకుంటూ అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యమంత్రి తన పాదయాత్ర కాలంలో మహిళలు పడుతున్న ఇబ్బందులను చూసి మహిళల జీవితాలలో వెలుగులు నింపే విధంగా దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 30 లక్షల మందికి ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు.

జాయింట్ కలెక్టరు జి.లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్రమంతటా 15 రోజులపాటు ప్రతీ ప్రాంతంలోను పండగలా ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. ఇన్నాళ్లు అద్దె ఇళ్లలో, గుడిసెలు వేసుకుని జీవనం సాగించే వారికి  మంచి రోజులు వచ్చాయన్నారు. పొరపాటున ఆయా గ్రామాల్లో ఎవరికైనా ఇంటి స్థలం రాకపోయినా ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. అర్హత వుండి గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లోనే ఇంటి స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. కాకినాడ గ్రామీణ మండలానికి సంబంధించి 18613మంది లబ్ధిదారులకు గానూ తొలిదశలో 748 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతుందని జేసీ తెలిపారు.

తొలుత సూర్యారావుపేట లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు శిలాఫలకాన్ని మంత్రి కన్నబాబు, ఎంపీ వంగా గీతతో కలిసి ఆవిష్కరించారు.

అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్, మంత్రి, ఎంపీ చేతుల మీదుగా లబ్ధిదారులకు వారికి కేటాయించిన ప్లాట్ల వద్ద ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ గ్రామీణ మండలం తహశీల్దారు వి.మురళీకృష్ణ, జడ్పీ డిప్యూటీ సిఇఓ పి.నారాయణమూర్తి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ)